క్లుప్తంగా

జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా చంటి స్వామి



గూడూరు: మండల కేంద్రానికి చెందిన చంటి స్వామిని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్‌గా నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

స్వయం పరిపాలన దినోత్సవం



కేసముద్రం/కురవి: కేసముద్రం విలేజీలో గల వివేకవర్ధిని హైస్కూల్‌లో మంగళవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. కురవి మండల కేంద్రంలోని నాగార్జున విద్యాలయంలో స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు.

సమష్టిగా పోరాడుతాం

గూడూరు: మానుకోట ప్రజలకు అభయహస్తం ఇచ్చేందుకు ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా సమష్టిగా పోరాడుతామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ మాయమాటలు ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. బీఆర్‌ఎస్‌కి ఓటమి తప్పదన్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం 39 గ్రామాల్లో చేపడతామన్నారు. కార్యక్రమంలో నాయకులు మాధవ పెద్ది అమరేందర్‌రెడ్డి, యాకూబ్‌పాషా, శ్రీనివాస్‌రెడ్డి, కంకటి ఉప్పలయ్య నాయకులు పాల్గొన్నారు.

పదిసార్లు పాలించారు.. సోయి లేదా?



పార్వతమ్మ గూడెంలో ప్రచారంలో మాట్లాడుతున్న శంకర్ నాయక్



స్వీట్‌షాపులో జిలేబీలు చేస్తున్న మంత్రి సత్యవతి, పక్కన శంకర్‌నాయక్

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్ నాయక్

నెల్లికుదురు: రాష్ట్రంలో పదిసార్లు పాలించిన పార్టీకి కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయాలనే సోయి ఎందుకు రాలేదని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోతు శంకర్ నాయక్ అన్నారు. మండలంలోని మునిగలవీడు, పార్వతమ్మగూడెం, నెల్లికుదురు, బ్రాహ్మణకొత్తపల్లి, బొడ్లాడ, రామన్నగూడెం, కాచికల్, సీతారాంపురం గ్రామాలల్లో మంగళవారం స్థానిక నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పరుపాటి రుక్మిణి, నాయకులు వెంకట్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, వైస్ ఎంపీపీ వెంకటేష్, రమేష్, బండారు శ్రీనివాసరెడ్డి, గుండ వెంకన్న, బోజ్యా నాయక్, మాన్ సింగ్, బిక్కు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

అధిక మెజార్టీతో గెలిపించాలి

శంకర్‌నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని మండల కేంద్రంలో మంత్రి సత్యవతి రాథోడ్, జెడ్పీ చైర్‌పర్సన్ అంగోతు బిందు, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ భూక్య బాలాజీ నాయక్, కేసముద్రం మార్కెట్ చైర్మన్ మర్రి రంగారావు, శంకర్‌నాయక్‌తో కలసి మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. మంత్రి సత్యవతి మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలను కొనబోయి దొరికిన దొంగ, కాంగ్రెస్ పార్టీకి అధ్యక్షుడు అయిన రేవంత్‌రెడ్డిని నమ్మి మోసపోతే గోస పడతామని ఓటర్లకు తెలిపారు. అనంతరం స్వీట్‌షాపులో జిలేబీలను కాల్చి విక్రయించారు. కార్యక్రమంలో సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు వెన్నాకుల వాణి శ్రీనివాస్, గండు సావిత్రమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు మేకపోతు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, నాయకులు పాల్గొన్నారు.

పత్తి సాగుపై రైతులకు అవగాహన



మాట్లాడుతున్న మాలతి

నర్సింహులపేట: మండలంలోని రామన్నగూడెం గ్రామంలో వ్యవసాయ శాఖ, కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఆధ్వర్యంలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు విధానంపై రైతులకు అవగాహన కల్పించారు. మంగళవారం నిర్వహించిన రైతు సదస్సులో కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి మాట్లాడారు. అధిక సాంద్రత సాగు ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. విత్తనాల ఎంపిక, విత్తుకోవాల్సిన విధానం, మొక్కల సాంద్రత, ఎకరాకు వాడే సంఖ్య, వాటికి వచ్చే రోగాలపై అధిక లాభాల కోసం వాడే మందులపై వివరించారు. అనంతరం అధిక సాంద్రత విధానంలో పత్తి సాగులో వచ్చే ఉపయోగాలపై కేవీకే శాస్త్రవేత్తలు కిశోర్, క్రాంతి రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఏడీఏ శోభన్ బాబు, ఏఓ రవిందర్‌రెడ్డి, ఏఈఓలు రామకృష్ణ, కరిస్మా, మౌనిక, రైతులు రవీందర్‌రెడ్డి, నర్సయ్య, యాకూబ్‌రెడ్డి పాల్గొన్నారు.

అవినీతి అధికారులపై చర్య తీసుకోవాలి

నెహ్రూసెంటర్: అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ 9 ఏళ్లుగా మానుకోటలో తిష్టవేసిన అవినీతి అధికారులపై చర్య తీసుకోవాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు మట్టూరి నాగేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. 39 మంది అధికారులు బీఆర్‌ఎస్ అభ్యర్థికి వత్తాసు పలుకుతున్నారని, వీరందరిపై ఎలక్షన్ కమిషన్, డీజీపీ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని వెల్లడించారు. జిల్లాలో ఎక్కువ కాలంగా పని చేస్తున్న అధికారులను బదిలీ చేయాలని ఆయన కోరారు. రిజిస్టర్ కార్యాలయంలో ఫేక్ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయని, ఇక్కడ పని చేసి బదిలీపై వెళ్లిన ఓ అధికారి చక్రం తిప్పుతున్నాడని, వేల ఎకరాల భూమి బినామీల పేర్ల మీద రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఆరోపించారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని తెలిపాడు.

ఓటమి భయంతోనే దాడులు



మాట్లాడుతున్న సంగీత

దంతాలపల్లి: ఓటమి భయంతోనే ఎమ్మెల్యే రెడ్యా నాయక్ తనపై దాడి చేయించాడని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య సంగీత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ.. నర్సింహులపేట మండలం గోప తండాలో ప్రచారం చేస్తున్న క్రమంలో అతని అనుచరుడైన సర్పంచ్ భర్త వంశీతో దాడి చేయించడం అమానుషం అన్నారు. ప్రజలు బీజేపీకి గ్రామగ్రామాన బ్రహ్మరథం పడుతుంటే, చూసి జీర్ణించుకోలేక దాడులు నిర్వహించడం సరికాదన్నారు. ఇప్పటికైనా దాడులు ఆపకపోతే ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు బిచ్చానాయక్, కరుణాకర్, కోటేష్, శంకర్, మధు, రవి , తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ అందరిని ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: ఈదులపూసపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలో బాలల దినోత్సవం



మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లి జెడ్పీ హైస్కూల్లో..



గార్ల అంగన్‌వాడీ కేంద్రంలో వేషధారణలో చిన్నారులు



కురవి: రాజోలు స్కూల్‌లో..



డోర్నకల్: సెయింట్ పాల్స్ పాఠశాలలో..



చిన్నగూడూరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..



కేసముద్రం: కల్వల జెడ్పీ హైస్కూల్‌లో..

అభివృద్ధికి ఓటు వేయండి : హరిప్రియ



ఇల్లెందు రూరల్ : మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియ



బయ్యారం: కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరిప్రియ

ఇల్లెందురూరల్/టేకులపల్లి: గడిచిన ఐదేళ్లుగా నియోజకవర్గ పరిధిలో అమలైన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని చూసి ప్రస్తుత ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుపై నిర్ణయం తీసుకోవాలని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కోరారు. ఇల్లెందు, టేకులపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆమె ప్రచారం చేశారు. ఆయా గ్రామాల కూడళ్లలో హరిప్రియ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలో 90 శాతం గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని, అన్ని గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యం వచ్చిందని తెలిపారు. గోదావరి జలాలను అందించేందుకు చేయాల్సిన పనులు టెండర్ల దశలో ఉన్నాయని చెప్పారు. అలాగే, బస్‌డిపో, ఐటీఐ కళాశాలను సాధించుకున్నామని, ప్రభుత్వాస్పత్రిని వంద పడకలుగా అప్‌గ్రేడ్ చేయించగా.. మరింత అభివృద్ధి కోసం తనను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్‌ఎస్‌లో చేరగా హరిప్రియ వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు శీలం రమేష్, ఖమ్మపాటి రేణుక, బండారు వెంకన్న, బండారు శ్రీనివాస్, పూనెం లింగమ్మ, ఘాజీ, నారాయణ, గిన్నారపు రాజేష్, కుంజ కృష్ణ, అలెం కౌసల్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

బయ్యారం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి హరిప్రియ ఆధ్వర్యాన ఆ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని, రాష్ట్రంలో రానున్నది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనన్నారు. అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాతా గణేష్, నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



మానవహారం నిర్వహిస్తున్న విదార్థులు

కేసముద్రం: ప్రతీ ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ దామోదర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులతో కలసి ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఎంపీడీఓ రవీంద్రరావు, ఆర్‌ఐలు బాబు, శైలజ, ఏపీఎం రాజీర్, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు ద్విచక్రవాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

మరిపెడ రూరల్: రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరికి గాయాలైన ఘటన మరిపెడ మండలం గాలివారిగూడెం స్టేజీ సమీపంలో 365 జాతీయ రహదారిపై మంగళవారం రాత్రి జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. సీరోలు మండలం కొర్లకుంటతండాకు చెందిన దారావత్ నగేష్, బానోతు విజయ పని నిమిత్తం ద్విచక్రవాహనంపై మరిపెడకు వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో మహబూబాబాద్ నుంచి మరిపెడకు వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీకొనడంతో దారావత్ నగేష్, బానోతు విజయకు గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయండి: కోరం కనకయ్య



గార్ల : కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న కనకయ్య



ఇల్లెందు : సమావేశంలో మాట్లాడుతున్న మువ్వా విజయ్‌బాబు

ఇల్లెందు: కార్యకర్తలంతా పదిహేను రోజుల పాటు కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా శ్రమించాలని.. ఇందులో బూత్ లెవల్ కమిటీలు కీలకంగా వ్యవహరించాలని కాంగ్రెస్ ఇల్లెందు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మువ్వా విజయ్‌బాబు సూచించారు. ఇల్లెందులో మంగళవారం జరిగిన బూత్ కమిటీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్లను ఒకటికి రెండుసార్లు కలిసి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమలయ్యే పథకాలను వివరించాలన్నారు. ఇదేసమయాన బీఆర్‌ఎస్ పాలనలో హామీలు విస్మరించిన తీరును విడమరిచి చెప్పాలని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య మాట్లాడుతూ.. తన గెలుపు కోసం అవిశ్రాంతంగా పోరాడాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డబ్బులతో వచ్చే వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వైఎస్సార్ టీసీ నాయకురాలు బానోతు సుజాత మాట్లాడగా గార్ల జెడ్పీటీసీ జాటోతు జాన్సీ, నాయకులు యదళ్లపల్లి అనసూర్య, డానియేల్, పులి సైదులు, గింజల నర్సిరెడ్డి, రామారావు, ములసయ్య, దేవానాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

టేకులపల్లి/గార్ల: బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ మేరకు టేకులపల్లి మండలం కోయగూడెంలో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరిన వారికి కనకయ్య కండువాలు కప్పి ఆహ్వానించారు. అలాగే, గార్ల మండలంలోని సత్యనారాయణపురం, గోపాలపురం గ్రామాల నుంచి 13 కుటుంబాలు కోరం కనకయ్య సమక్షంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ నాయకులు పూనెం సురేందర్, బోడ సరిత, నర్సింగ్ లక్ష్మయ్య, కాలె ప్రసాదరావు, బోడ మంగీలాల్, భట్టు విజయ్, బాయమ్మ, ధరావత్ భద్రం, ఉదయ్‌కిరణ్, బిజ్జ రవీందర్, సురేష్, ప్రసాద్, రాసమల్ల నర్సయ్య, దనియాకుల రామారావు, భూక్యా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మండలంలోని మాధవాపురం ఎంపీటీసీ ఇస్లావత్ నరేష్ మంగళవారం తెలిపాడు. ఆయనతోపాటు నగేష్, వెంకన్న, రవి, నాగేష్, వీరు, లింగ్యా, వీరన్న, సురేష్, శంకర్, తదితరులు రాజీనామా చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

నెల్లికుదురు: మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా అనుదీప్, కోశాధికారిగా పవన్ కుమార్, గౌరవ అధ్యక్షుడిగా రాజీవ్‌కుమార్, మోహన్‌రెడ్డి, జేవీ రత్నం, గౌరవ సలహాదారులు కుమారస్వామి, అబ్రహం, ఉపాధ్యక్షుడు లాలు, సహాయ కార్యదర్శి సేవ్యా, సభ్యులను ఎన్నుకున్నారు.

సీఎం సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు

పెద్దవంగర: తొర్రూరులో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మంగళవారం మండలంలోని అన్నిగ్రామాల నుంచి పార్టీ శ్రేణులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు.

వాహనాల తనిఖీ



మహబూబాబాద్ రూరల్: సార్వత్రిక ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం టౌన్ సీఐ సతీష్, ఎస్సైలు దీపికరెడ్డి, తాహెర్ బాబా, సిబ్బంది తనిఖీ చేశారు.

నోట్‌బుక్స్ పంపిణీ

కురవి: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు మహబూబాబాద్‌కు చెందిన వాసవి వనిత క్లబ్ తరఫున నోట్‌బుక్స్ మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు కిషోర్, అధ్యక్షురాలు పుష్ప, కోశాధికారి స్రవంతి పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

డోర్నకల్: సీరోలు మండలం చిలుకొయ్యలవాడు, అందనాలపాడు, డోర్నకల్ మండలం పెరుమాళ్లసంకీస గ్రామాల్లో డోర్నకల్ సీఐ బి.ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు.

సహకార దినోత్సవం



గార్ల: 70వ అఖిల భారత సహకార దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం గార్ల పీఏసీఎస్ కార్యాలయంలో సొసైటీ సీఈఓ సింగు వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిబ్బంది భీముడు, రాజేష్, రవి, చంద్రశేఖర్, భద్రమ్మ, రైతులు పాల్గొన్నారు.

హనుమాన్ యజ్ఞ పూజలు

మహబూబాబాద్ రూరల్: కార్తీక మాసం ప్రారంభాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని హనుమంతుని గడ్డలో గల హనుమాన్ దేవాలయంలో మంగళవారం హనుమాన్ యజ్ఞం పూజలను ఆలయ ప్రధాన అర్చకులు దాసరోజు సందీప్ శాస్త్రి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.

డోర్నకల్: మండలంలోని ముల్కలపల్లి కోదండ రామస్వామి ఆలయంలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరిక



దంతాలపల్లి: మలిదశ ఉద్యమకారుడు ధర్మారపు వెంకన్న మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీని వీడి సుమారు 30 కుటుంబాలతో కాంగ్రెస్‌లో చేరాడు. చంద్రమౌళి, వాసు, నాగన్న, రాము, వెంకటేష్, వీరన్న, రత్నాచారి పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం

సాక్షి నెట్‌వర్క్: మానుకోట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న బానోతు శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని 2వ వార్డు కౌన్సిలర్ బండి ఇంద్ర వెంకన్న తెలిపారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని జమాండ్లపల్లిలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో మానుకోట ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి తన తండ్రిని మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని శంకర్ నాయక్ కుమార్తె బానోత్ తేజస్వీ అన్నారు. మండలంలోని సోమ్లా తండా, పర్వతగిరి, రోటిబండ తండా గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. శంకర్‌నాయక్ గెలుపు కోసం గూడూరులో మంగళవారం పార్టీ రాష్ట్ర నాయకుడు భీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, మండల నాయకులు నూకల సురేందర్, బోడ కిషన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. డోర్నకల్ నియోజకవర్గంలో ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నాను. నేను పక్కా లోకల్ తగ్గేదేలేదని బీఆర్‌ఎస్ డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. సీరోలు మండలం చింతపల్లి, సీరోలు, కాంపల్లి, ఉప్పరిగూడెం, తాళ్ల సంకీస ఉమ్మడి గ్రామాలతోపాటు తండాల జీపీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్లు, అయోధ్య, భజనతండ, బలరాంతండ, అమనగల్, గుండాలగడ్డతండ, కస్నాతండ, సింగారంలో మంగళవారం ప్రచారం నిర్వహించాడు.

బీఎస్పీ..

ఏనుగు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ నెల్లికుదురు మండలంలోని వివిధ గ్రామాలల్లో మహబూబాబాద్ నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి గుగులోతు శేఖర్ నాయక్ మంగళవారం ప్రచారం నిర్వహించాడు.

మతతత్వ పార్టీలకు బుద్ధి చెప్పాలి

గార్ల: మతతత్వ, బూర్జువ పార్టీలకు ఈనెల 30న జరిగే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు సాదినేని వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. న్యూడెమోక్రసీ పార్టీ ఇల్లెందు ఎమ్మెల్యే అభ్యర్థి మోకాళ్ల కృష్ణను గెలిపించాలని కోరుతూ మంగళవారం గార్ల పురవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎన్నికల మండల కమిటీని ఎన్నుకున్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య, మండల నాయకులు సత్యనారాయణ, సక్రు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లో రాణించాలి

మరిపెడ రూరల్: యువత రాజకీయాల్లో రాణించాలని డోర్నకల్ నియోజక వర్గ బీఆర్‌ఎస్ యువ నాయకుడు డీఎస్ రవిచంద్ర అన్నారు. మండలంలోని స్టేజీతండా గ్రామ పంచాయతీకి చెందిన పలువురు యువకులు రవిచంద్రను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.